## దీక్ష-పూర్ణదీక్ష

## సనాతన ఋషుల సాంప్రదాయములతో ఆధునిక పరిష్కారములు

దీక్ష అనేది మానవజన్మ ధర్మాచరణకై ప్రతీకగా, దైవతత్వానుభూతితో జీవిస్తూ ప్రతి మానవుడు తన జన్మను సార్థకము చేసుకొనుటకు అనాది నుంచి ఋషులు, మహర్షులు, యోగులు అందిస్తూ వస్తున్నదీ అమూల్యమైన అవకాశము. కాని ఈ పవిత్రమైన పదానికి సరియైన అర్థము, ఆచరణ తెలుసుకొనలేక, తెలిసినా ఆచరించి దాని ద్వారా పూర్ణ ఫలితములను పొందకుండా అల్ప ఆలోచనలతో, అల్ప సంతోషములతో జీవిత కాలమును వృధా చేసుకుంటున్నారు. ఎన్నో విధముల దీక్షలు మానవులకు లభ్యమున్నను, కోట్ల మంది దీక్షలు తీసుకుంటున్నను వాటి ఫలితాలను అనుభవములోకి తెచ్చుకోలేకపోతున్నారు. కాని మనము తెలుసుకోవలసినది ఏమిటంటే ఈ దీక్ష అనేది మన దైనందిన జీవితానికి తప్పనిసరి అవసరము.

ఇక పూర్ణ దీక్ష విషయానికి వస్తే అది అందరూ ప్రసాదించటానికి అర్హత కలిగి ఉండదు. ప్రాచీన కాలంలో ప్రసాదించటానికి అర్హత ఉన్నవారు కూడా అందరికి ప్రసాదించేవారు కాదు. పూర్ణ దీక్షలు కేవలం పూర్ణయోగులు, తపస్వీకులు మాత్రమే ప్రసాదించటానికి అర్హత కలిగి ఉంటారు. మనకు ఈ జన్మ అదృష్టము, మనకు సోమనాథ మహర్షులవారి రూపంలో పూర్ణయోగులు, తపస్వీకులు లభించటము. ఈ కలియుగ ప్రభావాల నుంచి, మన దైనందిన ఒడిదుడుకులను అధిగమించి, శునకస్వభావాలను, నీచపు ఆలోచనలను అరికట్టి ఉన్నత మానవులుగా జీవించటానికి వారు అఖండదీక్ష తీసుకొని మహాయోగం అనే పూర్ణదీక్షను రూపొందించి మనకు గత కొంత కాలంగా అనేక అవకాశములు ప్రసాదిస్తున్నారు. ఇందులో భాగంగానే కార్తీక పౌర్ణమి, **నవంబరు 14, 2016 సోమవారం** రోజున మనందరికి పూర్ణదీక్ష స్వీకరించుకునేందుకు సంకల్పాన్ని అందించారు.

మోక్షప్రాప్తికి మార్గం సుగమము చేసుకొని, దైవచింతనలో స్మరణం, మననము చేసుకుంటూ సులువైన ఆచరణతో ఉపయోగములు, మహాఉపయోగములు అన్ని కలుపుకొని అనందము, మనశ్శాంతి, తృప్తి, ఆయురారోగ్యములను పొందుటకు ఇది మనకు ఒక సువర్ణ ఆవకాశము. మనకు సోమనాథ మహర్షులవారు ప్రసాధిస్తున్న వరము. ప్రాచీన విద్యాచరణతో విద్యార్థులకు ఆధునిక విద్యలలో ఉన్నతి, ర్యాంకులు, ఉద్యోగము మరియు ఇతర మహోన్నత సంకల్పములతో **స్పటికలింగమును** ప్రసాధించుట. ఇందులో భాగంగానే దీక్షకాలంలో సోమశివసాన్నిధ్యములో జరిగే యాగములు, గురుపాదుకాభిషేకములు, మహాశివరాత్రి పర్వదినమున లింగోద్భవ ఘడియలో జరిగే శతఏకాదశ రుద్రాభిషేకములలో పాల్గొని తరించగలరు. అనంతరము దీక్ష విరమణ జరుగును. మొత్తం కలిపి 11 పర్యాయములతో పాల్గొనే అవకాశము కలదు (కార్యక్రమ తేదీలు క్రింద వివరంచబడినవి). ఈ పూర్ణదీక్ష కార్యక్రమములో పాల్గొనేవారికి 100యాగములు చేసిన ఫలితము లభించే అవకాశముందని తెలియజేశారు మహర్షులవారు. **విరాళముల వివరములు:** పూర్ణదీక్షకు విరాళము రూ. 11000.00.

### తేది 13-11-16న ఆదివారం యాగం అనంతరం, రాత్రి 12గం||కు శ్రీశైలం హఠకేశ్వరం క్షేత్రంలో సోమనాథ జ్యోతిర్లింగం శంఖుస్థాపన కార్యక్రమం జరుగును. భక్తులందరూ ఈ చారిత్రాత్మక బృహత్తర కార్యములో భాగస్తులై జన్మధన్యులు కాగలరు.

**ముఖ్య గమనిక - సద్గురు సోసమనాథ మహర్షులవారి మహాసమాధికి రూ.11000.00 లేదా ఆపైన విరాళములు అందించినవారికి పూర్ణదీక్ష ఉచితంగా స్వీకరించుకొనవచ్చును.**

**కార్యక్రమ వివరములు: యాగము తేదీలు**
**హైదరాబాదులో:** 14-11-16, 27-11-16, 27-12-16, 26-01-17, 24-02-17**(మహాశివరాత్రి)**,
**శ్రీశేలంలో:**13-12-16, 12-01-17, 10-02-17
**అక్షరలక్ష్యములమహాయాగం మరియు గురుపాదుకాపూజ:** 23-01-17, 24-02-17
లింగోద్భవసమయంలో శతఏకాసదశరుద్రాభిషేకములు: 24-02-17**(మహాశివరాత్రి)**

**జై సోమనాథ**

## కోటి వత్తుల దీపాలతో అలంకరణ కార్యక్రమము

ఈ కార్యక్రమము నవంబర్ 13 ఆదివారం శ్రీశైలంలో, 14 సోమవారం హైదరాబదు శ్రీ సోమనాథ క్షేత్రంలో కార్తీక పౌర్ణమి పర్వదిన శుభఘడియలలో నిర్వహించబడును .

కార్యక్రమ ముఖ్య అంశములు:

1. సాక్షాత్తు ఒక యోగి దివ్య సంకల్పముతో వారి దివ్యసన్నిధిలో కోటి వత్తులతో దీపాలు వెలిగించే కార్యము కలియుగములోనే కనివిని ఎరుగనిది. ఇందులో భాగస్వాములైనవారు జన్మధన్యులు. ఈ అరుదైన సదావకాశాన్ని అందరూ అందుకోండి, ఇతరులందరికి అందించండి.
2. క్షేత్రంలో భక్తులు స్వయముగా వారి వారి శక్త్యానుసారం మహర్షులవారిపై అత్యంత భక్తి, నమ్మకము, శ్రద్ధలతో ఓం సోమనాథాయ నమః మంత్రంతో వత్తులతో తయారు చేసి అందరికి అందించుట.
3. దీపారాధన నూనె మరియు షుమారు 5555 వత్తులు పట్టే మట్టి పాత్రను క్షేత్రంలోనే ఏర్పాటు చేయబడును. మొత్తం కలిపి రూ.111.00 విరాళం సమర్పించుకొనగలరు. మీరు సంకల్పించుకున్న వత్తుల సంఖ్యకు తగినట్లుగా విరాళం చెల్లించి క్షేత్రంనందు తీసుకొనవచ్చును.
4. కార్తీక పౌర్ణమి శుభఘడియలలో సా||6.00గంల హారతి అనంతరం యాగం మరియు దీపోత్సవ కార్యక్రమము జరుగును. అనంతరం మహర్షులవారి భజన/తత్వగానం మరియు పౌర్ణమి సోమగిరి ప్రదక్షిణ కార్యక్రమము జరుగును.
5. ఈ కార్యక్రమములో ఎటువంటి భేదభావం లేకుండ అందరూ పాల్గొనవచ్చును. ముఖ్యంగా మనమందరము పాల్గొంటూ క్రొత్తవారిని పాల్గొనే విధంగా ప్రోత్సహించి మహర్షులవారి కృపకు పాత్రులయ్యే విధంగా, వారి సంకల్పశక్తితో మన జీవితాలను సుఖమయం చేసుకునే విధంగా అందరూ కృషి చేయవలెను.
6. బాలవిద్యార్థి యువతరాలను ప్రత్యేక శ్రద్ధతో పాల్గొనే విధంగా ప్రోత్సహించుట. దాని ఫలంగా వారి వారి విద్యలలో, ఆరోగ్యములలో మరియు ఇతర విషయములలో అభివృద్ధి కలిగే అవకాశము పొందగలరు.
7. కార్యక్రమములో భాగంగా పౌర్ణమి సోమగిరి ప్రదక్షిణలో మీ మీ శక్త్యానుసారం ప్రదక్షిణలు చేసుకొనవచ్చును. సోమగిరి ప్రదక్షిణ ద్వారాలు ఆ రాత్రంత తెరిచే ఉండును.
8. ముఖ్యంగా దేహశుద్ధికి, పవిత్రతకు, మనస్సు శుద్ధికి, పవిత్రతకు మహర్షులవారు అందరికి అందిస్తున్న సువర్ణ అవకాశం. దేహశుద్ధి, పవిత్రతతో ఆరోగ్యం మరియు మనస్సు శుద్ధి, పవిత్రతో ప్రశాంతతకు అవకాశం కలదు.
9. అందరూ ఈ వినూత్న చారిత్రాత్మక కార్యములో పాల్గొని సర్వారిష్టములు తొలగించుకొని సర్వశుభములు పొందే అవకాశమును సొంతం చేసుకోండి.

ఇతర వివరములకు క్షేత్రం రిసెప్షన్ కు ఫోన్ మరియు ఈ ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు: 957359173, 9502353689, 8977861986, 9000171781, 9393239326, 833293242, 9492923732, 9704133469, 9573517520.